



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 21 ఆగస్టు 2025 పేజీలు 11

పరిగిలో రూ. 26కోట్లతో

## 100 పడకల ఆసుపత్రి



పరిగి.మేజర్ న్యూస్ (ఆగస్ట్ 20). పరిగి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. మిగతా 3లో

మహిళా అధికారుల సంఖ్య పెరుగుతున్నందుకు

# గర్వంగా ఉంది : మంత్రి సీతక్క



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20)
తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ లో మొదటి తెలంగాణ మహిళా పోలీసు అధికారుల రాష్ట్ర స్థాయి సదస్సు లో బుధవారం తెలంగాణ పంచాయతీ రాజ్ – గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా సంక్షేమం – శిశు అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క ముఖ్య అతిధిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సులో పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్త్ ఐ పి ఎస్ మొదటి మహిళా పోలీస్ అధికారుల రాష్త్ర స్థాయి సదస్సు లక్ష్యాలను, సదస్సులో చేర్చించే ముఖ్యాంశాలను మంత్రి కి వివరించారు. ఈ మూడురోజుల సదస్సులో కాన్స్టేబుల్ నుండి డీజీపీ స్థాయి అధికారులందరూ ఐదు గ్రూపులుగా చర్చించి ఒక నివేదికను ముఖ్యమంత్రి అందజేస్తారని తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ... మిగతా 2లో



## నేడు చేవెళ్లకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాక

పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమంతో ప్రజల వద్దకు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అగస్టు 20): పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా నేడు చేవెళ్లకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ చందర్ రావు రానున్నారని భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన 'సూర్య' జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ... మిగతా 2లో

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి

- పరిగిలో నూతన తహశీల్దార్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభం - కలెక్టర్ ప్రతీక్ జైన్



**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 20)**
తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అందరు కార్యాలయంలో అందుబాటులో ఉండి కార్యాలయానికి వచ్చే ప్రజలకు సానుకులతతో ఉన్నత సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 3లో

## ముంపు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 20):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మిథిలా నగర్ ప్రాంతంలో ముంపు సమస్యలను ప్రత్యక్షంగా బుధవారం నాడు పర్యటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. సబితమ్మ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రెడ్డి, డి ఈ మాజీ కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, దిప్ లాల్ చౌహన్, సునీత బాలరాజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



## మిత్ర కవిత్వం సమగ్ర పరిశీలనలో పిహెచ్‌డి పట్టా



కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం గ్రామానికి చెందిన సి.అనిత పీహెచ్‌డీ పట్టా పొందింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 84వ స్నాతకోత్సవంలో మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ శర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ చేతుల మీదుగా ఆమెకు పీహెచ్‌డీ పట్టా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొఫెసర్ కాశీం పర్యవేక్షణలో పీహెచ్‌డీతో మిత్ర కవిత్వం సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క, కుటుంబ సభ్యులు, ఉద్యమకారులు ఆమెను అభినందించారు.

# నా చివరి శ్వాస జనం కోసమే

▶▶ కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవే లక్ష్యం : మాజీ జడ్.పి.టి.సి దశరథ్ నాయక్ ▶▶ కడ్తాల్ లో అంగరంగ వైభవంగా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు

▶▶ భారీ ర్యాలీతో ఊరేగింపు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ▶▶ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన దశరథ్ నాయక్





కడ్తాల్, మేజర్ న్యూస్ ( ఆగస్టు 20): కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జడ్.పి.టి.సి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు బుధవారం ఆయన అభిమానులు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, ఏఎమ్ సి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, వివిధ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానుల మధ్యన దశరథ్ నాయక్ భారీ ర్యాలీతో బయలుదేరి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఆనందోత్సాహాల మధ్య పండగల జరుపుకున్నారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ ను వారు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు , కార్యకర్తలు మాట్లాడుతూ 24 గంటలు ప్రజాసేవ అంటూ ప్రజల నడుమ కనిపించే దశరథ్ నాయక్ సేవలు నియోజకవర్గ ప్రజలకు ఎంతో అవసరమన్నారు.అదేవిధంగా తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దశరథ్ నాయక్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు, మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ లను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. దశరథ్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ వైస్ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నేత మనవడి పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిలు





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:20): జిల్లేడు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్ మనవడు సాయి బాను తేజ జన్మదిన వేడుకలు బుధవారం నాడు ఘనంగా జరిగింది. చౌదరి గూడెం లో నీ వి యన్ ఆర్ పంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ లు పాల్గొన్నారు. వారు వెంకటేశ్ మనువడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీది గడ్డ బాబు రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కొంధుర్గ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్ నారాయణ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్, మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు రాములు, మణయా, కొంది యాదయ్య, కో ఆప్షన్ మెంబర్ కోనేరు నర్సింగ్ రావు, అక్రమ్, శివరాజ్, పొట్టి బాల్ చంద్రయ్య, పడాకంటి ప్రవీణ్, రఘు పటేల్, అజ్మా రీ, ఇస్మాయిల్, సతీశ్, గుడిసె బాల్ రాజు, వేణు, రాంచరణ్, జాని, రవి, జయంత్ రెడ్డి, మంగలి విరేశ్, కొందూ ర్గు మాజీ జడ్పటీసీ కుమారుడు రామకృష్ణ, మదేపురం మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మండల ఉపాధ్యక్షుడు బంగారు రామచంద్రయ్య, ప్రకాశ్, తదితరులు పాల్గొని సాయి బాన్ తేజను ఆశీర్వదించారు.

### మహిళా అధికారుల సంఖ్య పెరుగుతున్నందుకు

# గర్వంగా ఉంది : మంత్రి సీతక్క



**మొదటిపేజీ తరువాయి...** మహిళల శ్రేయస్సు కోసం ప్రభుత్వము ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు. అధికారులందరూ నిబద్ధతతో క్రమశిక్షణగా తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని సూచించారు. నేటి సమాజం పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందాలని కోరారు. మహిళా అధికారుల సంఖ్య పెరుగుతున్నందుకు గర్వపడుతున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా పోలీస్ అధికారులకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామన్నారు. భవిష్యత్‌లో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు ప్రభుత్వం దానికి అనుగుణంగా కార్యాచరణ చేపడుతుందని వెల్లడించారు.మహిళా పోలీస్ అధికారుల శిక్షణ భద్రత మరియు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు.మహిళా పోలిసుల సమస్యల కోసం డీజీపీ ప్రత్యకమైన ఒక సెల్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని సూచించారు. తమిళనాడు మరియు ఇతర రాస్ట్రాలలో మహిళా అధికారులకు ప్రత్యకమైన సౌకర్యాలు కలిపించిన విధంగా మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 90 పోలీస్ స్టేషన్ల అధికారులు, ఇతర యూనిఫామ్ డిపార్ట్మెంట్స్ అయిన జైళ్ల శాఖ, అటవీ శాఖల నుండి దాదాపు 400 మంది అధికారులు పాల్గొన్నారు. మంత్రి సీతక్కను అకాడమీ డైరెక్టర్ మరియు ఇతర సీనియర్ అధికారులు శాలువాతో సత్కరించి మెమొంటోను అందించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రమునుండి హాజరైన డిఐజి వినీత్ ను, స్వాతిలక్రా ఐ పి ఎస్, అడిషనల్ డీజీ, బాలనాగదేవి ఐ పి ఎస్, అడిషనల్ డీజీ, చారుసిన్హా ఐ పి ఎస్, అడిషనల్ డీజీలను మెమొంటోలతో అకాడమీ డైరెక్టర్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్వాతిలక్రా ఐ పి ఎస్, అడిషనల్ డీజీ. బాలనాగదేవి ఐ పి ఎస్, అడిషనల్ డీజీ, చారుసిన్హా ఐపిఎస్, అడిషనల్ డీజీ, రమా రాజేశ్వరి, ఐపిఎస్ డిఐజి, ఎస్పీ స్థాయి అధికారులు మరియు అకాడమీ ఇండోర్ మరియు ఔట్డోర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేవెళ్లకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాక

**మొదటిపేజీ తరువాయి...** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ స్టేజి వద్ద మధ్యాహ్నం 2:30 గంటలకు బీజేపీ కార్యకర్తలు స్వాగతం పలకనున్నారని,.మధ్యాహ్నం 3 గంటలకు చన్వెళ్లిలో రైతులతో ముచ్చ టించనున్నారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు నాన్చేరి గ్రామంలో బీజేపీ కార్యకర్తలతో సమావేశం ఉంటుం దన్నారు. రాత్రి 7 గంటలకు కార్యకర్తలతో కలిసి డిన్నర్ చేయనున్నారని తెలిపారు. 22న ఉదయం 10 గంటలకు ఆలూరు గ్రామంలో మహిళా సమ్మేళన కార్యక్రమంలో పాల్గొంటారని,12 గంటలకు పార్టీ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తారన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఖానాపూర్ స్టేజి వద్ద యువ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కేసీజీబీవీ మహేశ్వరంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహణ




మహేశ్వరం,మేజర్‌న్యూస్( ఆగస్టు 20): : మహేశ్వరం మండలం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో బుధవారం ఉల్లాస్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్సు సమన్వయకర్త, మండల విద్యాధికారి కస్నా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి కస్నా నాయక్ మాట్లాడుతూ.. అక్షరాస్యత సమాజ అభివృద్ధికి పునాది అని, వయోజన విద్య ద్వారా ఆర్థిక,సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. “ఉల్లాస్” కార్యక్రమం పెద్దల్లో విద్యపై ఆసక్తి పెంచి, వారిని సజాగ్రత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

★ ఎంపీడీఓ శైలజా రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యను ప్రోత్సహించడం ద్వారా సాక్షర సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, అక్షరాస్యత ప్రతి కుటుంబం అభివృద్ధికి దారి చూపే కాంతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సంతోష్, రిసోర్స్ పర్సన్స్ విఎల్ ఆనంద్ కుమార్, పి మహేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనాల నిర్వహణకు విరాళం అందజేత

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 20 ) ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలి మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి అన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని మంగళపల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీశ్రీ మాత మైసమ్మ, పోచమ్మ బోనాలను పురస్కరించుకొని, రూ. 15,116 విరాళంను బోనాల కమిటీ నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయిలు కృష్ణయ్య గౌడ్, మేండే తనయ్య, తిప్పిరెడ్డి జైపాల్ రెడ్డి, కొప్పు కృష్ణయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# పరిగిలో రూ. 26కోట్లతో 100 పడకల ఆసుపత్రి



పరిగిలో కొత్త చెరువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఎమ్మెల్యే.



ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ,ఎమ్మెల్యే.

మొదటిపేజీ తరువాయి...

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిలతో కలిసి నూతనంగా నిర్మించ బోతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న వేయింటింగ్ హాలు నిర్మాణ పనుల పై సంబంధిత అధికారితో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలో ఉన్న కొత్త కుంట చెరువును పరిశీలించారు.సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ఏం ఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసము ప్రొసిడింగ్ కాపీ అందజేశారు.

ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ వాసుచంద్ర, డి ఎస్ పి శ్రీనివాస్, ఈఈపిఆర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి



తహశీల్దార్ వేంకటేశ్వరీకు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎమ్మెల్యే టిఆర్ఆర్.

మొదటిపేజీ తరువాయి...

బుధవారము పరిగి నియోజకవర్గంలో పంచాయతి రాజ్ శాఖకు సంబంధించిన బిల్డింగ్‌లో తాత్కాలిక పరిగి తహసిల్దార్ కార్యాలయాన్ని స్థానిక శాసన సభ్యులు టి. రామ్ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పి నారాయణరెడ్డిలతో కలిసి ప్రారంబించారు. పూజ కార్యక్రమాలు నిర్వహించి తహసీల్దారు వెంకటేశ్వరిని కుర్చీలో కూర్చోబెట్టి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.... సి బ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ కార్యాలయంలో అందుబాటులో ఉండా లని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు సమయ స్ఫూర్తితో, మర్యాదగా మెలగాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలు, ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్‌డిఓ వాసు చంద్ర, డిఎస్‌పి శ్రీనివాస్, ఈఈపిఆర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, సంబంధిత అధికారులు,నాయకుతదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ పంపిణీ
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్, ఎల్‌ఓసి చెక్కుల పంపిణీ



లబ్ధి దారులకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ నేర్చుకున్న 35మంది లబ్ధిదారులకు బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పిఏసీఎస్ ఫంక్షన్ హాలో కుట్టు మిషన్ లు, సర్టిఫికేట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతుందని చెప్పారు.

అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందించి అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, పిఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, చౌడపూర్ మండల అధ్యక్షుడు ఎల్లటి అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, సత్య హరిచంద్ర, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, విఠల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, మోత్కూరు వెంకటేష్, స్థానిక నాయకులు భాను, మురళి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ యూనివర్సిటీలో విద్యతో పాటు ఉపాధి అవకాశాలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విద్యతో పాటు ఉపాధి అవకాశాల కోసం యూనివర్సిటీ కృషి చేస్తుందని విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్రాన్ని డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ దయాకర్ సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానమ్, అధ్యాపకులతో కలిసి యూనివర్సిటీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో విద్యను అభ్యసించే అభ్యర్థులు వృత్తి విద్యతో ఉపాధి పొందే విధంగా రుణ సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎంబ్రాయిడరీ, కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఆదివాసీలు, గిరిజనులు, ట్రాన్స్‌జెండర్, దివ్యాంగులకు ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 3వేల మంది వివిధ కోర్సులకు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ నెల 30 వరకు పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, పాల్ టెక్నిక్ పాసైన విద్యార్థులు అర్హులు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

## - బాలగౌని వెంకటేష్ గౌడ్



రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వెంకటేష్ గౌడ్.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** దేశ సంకేతిక అభివృద్ధిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగౌని వెంకటేష్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలోని ప్రధాన కూడలి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ యువ ప్రధానిగా అన్ని రంగాలలో దేశాభివృద్ధికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ ముదిరాజ్, యు.వెంకటేష్, పల్లెపు రమేష్, గంధ మల్ల రమేష్ గౌడ్, మధుకర్ రెడ్డి, జాఫర్ హుస్సేన్, వినయ్, ప్రవీణ్, వి.లక్ష్మి, పావని, కాలనీ వాసులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




ఆర్థిక సహాయం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు జంగం యాదయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కే.బి రాజు, కృష్ణయ్య గౌడ్, నర్సింలు స్థానిక నాయకులు రఘు గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న ఇర్విన్ –గాంగ్యనగర్ మట్టిరోడ్డు

## బురదగుంటగా మారిన రహదారిపై వరినాట్లతో నిరసన తెలిపిన బిజెపి నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20): మాడ్గుల మండలం ఇర్విన్ నుండి గాంగ్యనగర్‌తాండ మీదుగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజల రాకపోకలకు గతంలో నిర్మించిన మట్టిరోడ్డు ఇటీవల కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు బురదగుంటను తలపించేలా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎస్టీఎస్‌డిఎఫ్ నిధులతో ఈ మట్టిరోడ్డును బిటిగా మార్చేందుకు అప్పటి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేయగా నేటికి ఎలాంటి నిర్మాణ పనికి నోచుకోలేదు. దీంతో ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇర్విన్ గ్రామానికి బిజెపి నాయకులు బుధవారం ఇర్విన్ – గాంగ్యనగర్‌తాండ మట్టిరోడ్డులోని వర్షపునీటిలో వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా బిజెపి మండల ఉపాధ్యక్షులు మాదాసు వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ ఇర్విన్ నుండి గాంగ్యనగర్‌తాండ మీదుగా మండలంలోని చెట్లగుట్ట తాండ, చౌటకుంట తండా, జాల్వంపుతాండ, నర్సంపల్లి, రెడ్డిపురం, ఆర్కపల్లి, జంగవాల్యతాండ, పడమటితాండ తదితర గ్రామాలు తాండాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, ఇటీవల కురిసిన భారివర్షాలకు ఈ రోడ్డు మొత్తం కొట్టుకుపోయి బురదగుంటలను తలపించేలా అధ్వాన్నంగా మారిందని తెలిపారు. వర్షాలకు కొట్టుకుపోయిన మట్టిరోడ్డులో ప్రమాదకర ప్రయాణాలు చేస్తూ వాహనదారులు గాయాలకు గురవుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఇర్విన్ – గాంగ్యనగర్‌తాండ రోడ్డు మార్గాన్ని బీటీ రోడ్డుగా మార్చి ప్రజల కష్టాలను తొలగించాలని బిజెపి ఆధ్వర్యంలో రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంల ఉపాధ్యక్షులు మాదాసు వెంకటయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి హరీష్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు దామర్ల అశోక్‌ప్రజాపతి, కిసాన్ మోర్చా నాయకులు రాజురెడ్డి, గుండె శ్రీశైలంగౌడ్, జవాజీ శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ★రైతులకు యూరియా అందించడంలో విఫలం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 20): రాష్ట్రంలో రైతుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని బీజేపీ సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి,ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు కన్నయ్యగారి బాల్‌రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం మడలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ...వర్షాకాలం సమీపించిన రైతులు పంటలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సరిపడ ఎరువులు నిల్వలు ఉంచకుండా, సరియైన సమయంలో సరఫరా అందించక రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారి అన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రకృతి విలయంతో పంటలు నష్టపోయిన కనీసం రైతులను పరామర్శించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. యూరియా కొతర ఉందని గగ్గోలు పెడుతున్నారని, కాంగ్రెస్ నాయకులు యూరియాను గోదాములలో నిల్వ ఉంచి బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని ఆరోపించారు. బ్లాక్ మార్కెట్‌కు తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవలన్నారు. యూరియా కొరత ఇబ్బందులు గురి చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కేంద్రం సమయానికి రైతులకు రైతు బీమా, సరిపడ ఎరువులు అందిస్తుంటే రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం యూరియా కొరత ఉందని రైతులు మోసం చేస్తున్నారని అరోపించారు. ప్రభుత్వం ఉచిత హామీలతో రైతులను మోసం చేస్తూ ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వ చ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని పేరొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసన్నగారి వెంక ట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సురసాని భూమిరెడ్డి, కార్యదర్శి చిలుకల రఘునందన్, కళ్లెం సుధాకర్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):డెంగీ, మలేరియా లాంటి విష జ్వరాలు దరి చేరకుండా జల్ పల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. ఈ మేరకు బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ 20వ వార్డులో డెంగీ సోకిన బాలుడిని పరామర్శించి, కుటుంబ సభ్యులనీ బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందని బాలుడి కుటుంబ సభ్యులు కమిషనర్ కు తెలిపారు. అనంతరం 20వ వార్డులో పర్యటించి అక్కడున్న పరిసరాలను పరిశీలించి, దోమల వృద్ధి నివారణకు మున్సిపల్ సిబ్బందితో ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి చుట్టూ మురుగు నీరు, చెత్త నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే విష జ్వరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని ప్రజలకు సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి నెలకొంటే మున్సిపల్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ అధికారి ఎం శ్రీనివాస్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం : కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20): భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యెన్నం శ్రీధర్‌రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్‌గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, నాయకులు కరుణాకర్‌రెడ్డి, గిరియాదవ్, పర్వతాలు, హరీష్‌రెడ్డి, నాగేష్, శ్రీధర్, యాదయ్య. సునీల్, అంజనేయులు, మల్లేష్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ భూతంపై ప్రధాని నరేంద్రమోదీ సర్జికల్ స్ట్రైక్

## జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అగస్టు 20): బెట్టింగ్ భూ తంపై ప్రధాని నరేంద్రమోదీ సర్జికల్ స్ట్రైక్ నిర్వహిస్తున్నారని రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం పార్లమెంట్‌లో బెట్టింగ్ బిల్లు ఆమోదం పొందినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెట్టింగ్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అభినందనీయమని తెలిపారు. సమాజంలో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ దేశ భవిష్యత్తు రక్షణలో మోదీ మరో ముఖ్యమైన అడుగు వేశారని అన్నారు. బెట్టింగ్ రూపంలో జరుగుతున్న అక్రమ వ్యవహారాలకు అడ్డుకట్ట పడటంతో పాటు చట్టబద్ధమైన వ్యవస్థతో పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును దేశ ప్రజలు హర్షిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన దైన శైలిలో తీసుకున్న ఈ కీలక నిర్ణయం దేశ యువతకు రక్షణ కలిగించే విధంగా ఒక సర్జికల్ స్ట్రైక్లా జరిగింది. సమాజంలో వ్యసనాల బారిన పడుతున్న యువతను కాపాడబోతోందని, క్రీడల గౌరవాన్ని కాపాడుతుందని కొనియాడారు.

# పల్లెకు పల్లెకు బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## –మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20) ఃచేవెళ్ల మండలం చన్‌వెల్లి గ్రామం నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచెందర్‌రావు గురువారం చేపడుతున్న పల్లెకు పల్లెకు బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కె.ఎస్ రత్నం పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించడానికి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి–సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ సమస్యలను తెలుసుకోవడం, ప్రజలతో నేరుఆ మమేకం కావడం బీజేపీ లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని, ప్రజలతో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తేనే ఈకార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు ఐక్యంగా శ్రమించి, పల్లెస్థాయిలో పార్టీ బలాన్ని విస్తరించాలని కోరారు. ఈసమావేశంలో మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, ఎండోమెంట్ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నాయకులు ఇంద్రసేనరెడ్డి, పత్తి సత్యనారాయణ, రవీందర్, కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

# డాక్టరేట్ అందుకున్న ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు





కందుకూరు,మేజర్‌న్యూస్ (ఆగస్టు 20): కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు డాక్టరేట్ అందుకున్నారు. ఈమేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు, అధ్యాపక, అధ్యాపకేతర బృంధం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.పర్వతాలు గౌడ్ ఎస్.వి యునివర్సీటీ డిల్లీ నుండి, హింది అధ్యాపకురాలు వై.శారద ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...పరిశోధన రంగంలో డాక్టర్ అందుకోవడంతో పాటు,వారి సేవలు విద్యార్థులకు అందించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు అధ్యాపకులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు
- ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి



మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను సర్టిఫికెట్లను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందినదోమమండలపరిధిలో ని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను సర్టిఫికెట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం దోమ గ్రామానికి చెందిన, మండలపరిధిలో ని వివిధ గ్రామాలకు చెందిన 99మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, మహిళలందరికీ ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, మహాలక్ష్మి పథకం, అమ్మ ఆదర్శ కమిటీ, మహిళలు ఆర్థిక రంగాల్లో డ్వాక్రా సంఘాల రుణాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు, వంటి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులను మహిళల పేరు మీదనే ఇస్తున్నామని తెలియజేశారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. పరిగి నియోజకవర్గానికి ఫస్ట్ దఫా 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోయే 3 సంవత్సరాలలో నియోజకవర్గంలో 20వేల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టించి ఇస్తామని ఆయన తెలిపారు. పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునే వారికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామానికి బీటి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని,మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ యాదవ రెడ్డి, తహసీల్దార్ గోవిందమ్మ, ఎంపీడీవోగ్యామా, ఎరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి,శాంత్ కుమార్,కాంగ్రెస్ నాయకులు శివకుమార్ రెడ్డి,రాములు నాయక్, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్యగౌడ్ ,జాకటి వెంకటయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రాములు గౌడ్, మొగులయ్య గౌడ్, దోమ మండల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.

# సాగునీరు, త్రాగునీరు లక్ష్యంగా ప్రాజెక్టులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

- పాలమూరు - రంగా రెడ్డి ప్రాజెక్టు డిపిఆర్ సిద్ధం ...
- పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ .....

**పరిగి. మేజర్‌న్యూస్(ఆగస్ట్ 20).**

సాగునీరు, త్రాగునీరు లక్ష్యంగా ప్రాజెక్టులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాం. మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి డిపి ఆర్ సిద్ధం చేసిందని త్వరలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గత బిఆరెస్ ప్రభుత్వం పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టును తుంగలో తొక్కి మన ప్రాంతానికి సాగునీ రు తాగునీరూ రాకుండా అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షం లో ఉన్నప్పుడు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు స్థలం వద్ద అప్పుడు ఎంపీలుగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి మరియు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను తీసుకువచ్చి పెద్ద ఎత్తున మీటింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఒత్తిడి తెచ్చే విధంగా పనిచేశామని గుర్తు చేశారు.. అదేవిధంగా పలుమార్లు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్యమాలు చేశామని కానీ ఏ రోజు కూడా ఈ ప్రాంతానికి సాగునీరు కానీ, త్రాగునీరు ఇవ్వాలని గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన చేయలేదని కాబట్టే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని తెలియజేశారు. కేపీ లక్ష్మీదేవి వద్ద రిజర్వాయర్ రాబోతుందని గుర్తు చేశారు. కాలువల ద్వారా భవిష్యత్తులో ఈ ప్రాంతానికి సాగునీరు అందించి త్రాగునీరు గురించి ట్రిబుల్ ఆర్ రోడ్ కు అనుసంధానంగా మరియు కృష్ణ గోదావరి నదులను అనుసంధానం చేసి ఈ ప్రాంతంలో గ్రావిటీ ద్వారా భవిష్యత్తులో వేరే ప్రాంతాలకు త్రాగునీరు సాగునీరు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పనులు తొందరగా ప్రారంభం అయ్యేటట్టు చేస్తామన్నారు.



రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్. నాయకులు.

**ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..**

పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుని, యువతకు ప్రేరణగా నిలిచిన నాయకుడిగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారి భరతం పట్టిన

# ఇర్షాద్‌కు బెదిరింపులు

- తాండూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఇర్షాద్



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఇర్షద్.

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 20): తాండూరు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఇర్షద్ బుధవారం నాడు తాండూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.రెండు రోజుల క్రితం మున్సిపల్ ఉద్యోగి రమేష్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాం డెడ్‌గా పట్టుకున్న విషయం తెలిసిందే. ఇర్షాద్ కు సంబంధించి ఒక అనుమతి కోసం మున్సిపల్ ఉద్యోగి రమేష్ ను సంప్రదించడం,డబ్బులు డిమాండ్ చేయడంత ఇర్షాద్ డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకోవడం,రమేష్ ను ఏసీబీ కి పట్టించారన్న కక్షతో రమేష్ సోదరుడైన నగేష్ చంపుతానని బెదిరించాడని, ఇందులో బతుల నాగు అనే వ్యక్తి ప్రమేయం కూడా ఉన్నదని,వారి ఇద్దరి నుండి తనకి ప్రాణహాని ఉన్నదని ఇర్షద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తక్షిణమే వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నేత ఇర్షద్ కోరారు.

## నిరాశ్రయులైన కుటుంబానికి న్యాయం చేయాలి

- బీజేపీ దోమ మండల అధ్యక్షుడు బొంగు మల్లేష్



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20):** దోమ మండల పరిధిలో ని కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజమోని సత్తెమ్మ గృహం భారీ వర్షాలకు కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాన్ని వీఆర్‌ఏ డప్పు గోపాల్‌తో కలిసి బీజేపీ మండల అధ్యక్షుడు బొంగు మల్లేష్ పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం తరపున బాధితులకు వెంటనే పరిహారం, గృహ నిర్మాణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా, ప్రభుత్వం మాత్రం కళ్లుమూసుకుని చూస్తుందని,నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణ సహాయం అందించకపోతే బీజేపీ పార్టీ తరఫున నిరసన తెలుపుతామని హెచ్చరించారు. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి, అర్హత ఉన్న వారికి పరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమ ంలో బిజెపి యువ నాయకుడు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పలు సబ్జెక్టులను బోదించుటకు అర్హులైన అభ్యర్థులను నుండి ధరఖాస్తులు ఆహ్వానం

- ప్రిన్సిపల్ ఉషాకిరణ్




**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు,మోమిన్ పెట్ బూరుగుపల్లి, (పాత కలెక్టర్ ఆఫీస్)లో పీజీయేతేరపి, ఫిసిక్స్, కెమిస్ట్రీ మరియు తెలుగు సబ్జెక్టులు ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ ఉషాకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు: కెమిస్ట్రీ – ఫిజిసిక్స్ బోదించుటాకు ఎంఎస్‌సి బిఈడి, ఫిజియోథెరాఫి బోదించుటకు బిపిటి లేదా ఎంపిటి, తెలుగు బోధించుటకు ఎంఎ తెలుగు – బిఈడి ఉండాలని తెలిపారు. నేడు, రేపు ఇంటర్వ్యూ మరియు డెమోస్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 6301013028,7981718918 లను సంప్రదించాలన్నారు.

## ఉన్నత అధికారులు, గణేశుల మండపాల నిర్వాహకులతో ఇష్యూసులపై అవగాహన కార్యక్రమం





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 20): బాలాపూర్ మండల పరిధిలో ముఖ్యంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నేతృత్వంలో  వివిధ మండపాల ఇష్యూస్ ఏమైనా ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని  బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ మండలంలో  మహేశ్వరం డిసిపి ఆదేశాల మేరకు బాలపూర్ సిఐ ఎం. సుధాకర్ ఆధ్వర్యంలో స్మూత్ ఫంక్షన్ హాల్ లో గణనాథుని మండపాల యజమాన్యంతో పోలిసు ఉన్నతాధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఏలాంటి ఇష్యూలు ఏర్పడిన ఆయా డిపార్ట్మెంట్లకు వెంటనే తెలియజేయాలని వారు తెలిపారు. లోకల్ పోలీస్ వారు, పెట్రోల్ వారు పరివేక్షణలో ఉంటారన్నారు. గణేష్ మండపాల యజమాన్యాలు పోలీస్ సిబ్బందికి ఆయా డిపార్ట్మెంట్స్ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపి సునీత రెడ్డి, ఎ డీ సీ పీ సత్యనారాయణ, ఏసీబీ మహేశ్వరం జానకిరామ్ రెడ్డి, ఏసిపి మహేశ్వరం ట్రాఫిక్ చంద్రశేఖర్, ఆల్ డిపార్ట్మెంట్స్, బాలాపూర్ ఎమ్మార్వో, బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి, కందుకూర్ ఎలక్ట్రిసిటీ, బాలాపూర్ హెల్త్ డిపార్ట్మెంట్స్, జలపల్లి కమిషనర్, గణేష్ మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

★నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మాజీ ప్రధాని రాజీవ్



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 20):నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ 26వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నడింపల్లి వెంకటేష్ గౌడ్, పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి అంగరంగ వైభవంగా భారతరత్న దివంగత  మాజీ ప్రధాని రాహుల్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి రామిరెడ్డి, చల్లవల్ల వెంకటరెడ్డి, కోట్ల శ్యామ్ రావు, చల్లా జంగారెడ్డి, బి.జంగారెడ్డి నారన్ రెడ్డి, నారోజు శ్రీనివాసచారి, శ్యాంసుందర్ రెడ్డి, జి.ఆదిరెడ్డి, ఎం. కృష్ణారెడ్డి, ఈ. అంజిరెడ్డి వాటర్ కృష్ణారెడ్డి, ఎం. నరసింహ యాదవ్, అశోక్ కుమార్, కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజిఎంసి లోని రోడ్లకు మరమ్మతులు చేయించాలి అని కమిషనర్‌ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు వెంటనే  మరమ్మత్తులు చేయించాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిషనర్ శరత్ చంద్ర ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలోని ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు అడుగులోతు గుంతలు గా ఏర్పడ్డాయని తెలిపారు. వీటి కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతుండడంతో ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెల్లి వీలైనంత త్వరలో రోడ్లకు మరమ్మత్తులు చేయాలని కోరినట్టు తెలిపారు. వీటితోపాటు గతంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను వెంటనే  ప్రారంభించి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బి జె యం సి బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారిగా బిఆర్ఎస్‌లో  కాంగ్రెస్ నాయకులు చేరిక..




మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 20)ః కాంగ్రెస్‌లో విసుగుతో బిఆర్ఎస్‌లో చేరుతున్నారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మరియు రాష్ట్ర యువ నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి సమక్షంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటి సినియర్ నాయకులు మహమ్మద్ దస్తగిరి, మణికొండ కాంగ్రెస్ పార్టీ మైనారిటి విభాగం జాయింట్ కార్యదర్శి మహమ్మద్ మోసిన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మోహమ్మద్ రియాన్ మహమ్మద్‌పాయాస్ తదితరులను కండువాకప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ కమిషనర్ సరస్వతికీ వినతి

★సమస్యల పరిష్కారానికి స్పందించిన కమిషనర్



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 20): వినాయక హిల్స్  ఫేస్ టు కాలనీ సమస్యలపై ఏఐసిసి కోఆర్డినేటర్ బొయపల్లి రాఘవేంద్ర రెడ్డి బడంగ్ పేట్ కమిషనర్ సరస్వతికి వినతి అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక హిల్స్ ఫేస్ రెండు కాలనీ సమస్యలపై ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సమస్యలకు పరిష్కారానికై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాజకీయ, సామాజిక చైతన్యం అందించేది ఎస్ఎఫ్ఐ

-ఎస్ఎఫ్ఐ అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20) ః విద్యార్థులకు రాజకీయ చైతన్యం, సామాజిక చైతన్యం అందించేది ఎస్ఎఫ్ఐ అని, విద్యార్థులందరూ ఎస్ఎఫ్ఐలో సభ్యత్వం తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్‌కుమార్ అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, సమస్యల పరిష్కారం అయ్యే వరకు నిలుస్తున్న ఏకైక సంఘం అని అన్నారు. నిరంతరం విద్యార్థుల కోసం పోరాటాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక సంస్థలో చేరడం మాత్రమే కాదని, ఒక ఉద్యమంలో భాగమై, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయడమేనన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్‌గౌడ్, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు రేష్వంత్, డివిజన్ నాయకులు మాల చందు, రాము, ఇర్ఫాన్, శ్రీశైలం, విద్యార్థులు ఉన్నారు.

## బాధితున్ని ఆదుకోవాలి

-సీపీఎం ఆలూర్ కార్యదర్శి స్వామిగౌడ్, జంగయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20) ః వర్షానికి ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం ఆలూర్ గ్రామ కార్యదర్శి స్వామిగౌడ్, జంగయ్య కోరారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కూలిపోయిన ఇల్లును పరిశీలించి బాధితుడు చన్గోముల్ పెంటయ్యను పరామర్శించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ ఆలూర్ గ్రామ కార్యదర్శి స్వామిగౌడ్, జంగయ్య మాట్లాడుతూ..... ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆలూర్ గ్రామానికి చెందిన చన్గోముల్ పెంటయ్య ఇల్లు కూలిపోవడం బాధాకరమని, అధికారులు స్పందించి బాధితుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

నందిగామ మండలం తాటిగడ్డ తాండలో చోటుచేసుకున్న ఘటన





నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20): నందిగామ మండలం సిడితాండ గ్రామపంచాయతీ పరిధిలో 44వ బైపాస్ జాతీయ రహదారి కల్వర్టు వంతెన వద్ద మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో తాటిగడ్డ తాండకు చెందిన జటావత్ చాందిని (56) అనే మహిళ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.నందిగామ అయ్యప్ప దేవాలయ పరిసరాల్లో కూరగాయలు అమ్మి జీవనోపాది పొందే చాందిని ఈనెల 19న సాయంత్రం ఇంటికి తిరిగి వస్తూ రోడ్డుదాటే క్రమంలో ప్రమాదం సంభవించిందని విచారం వ్యక్తం చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు  మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు నందిగామ పోలీసులు తెలిపారు.

# రామంతాపూర్ ఘటనతో అప్రమత్తమైన విద్యుత్ శాఖ

● కరెంట్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు
● నాగారం మున్సిపాలిటీ, రాంపల్లిలో స్పెషల్ డ్రైవ్

**కీసర, మేజర్ న్యూస్(ఆగస్టు,20):** గత వారం రామంతాపూర్‌లో జరిగిన విషాద ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. శ్రీకృష్ణాష్టమి రథయాత్రలో రథం కేబుల్ వైర్ తగిలి, పైపైనున్న విద్యుత్ తీగ ద్వారా కరెంట్ పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనతో అప్రమత్తమైన విద్యుత్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కరెంట్ స్తంభాలపై అడ్డగోలుగా వేలాడుతున్న టీవీ కేబుల్ వైర్లు, ఫైబర్ నెట్‌వర్క్ వైర్ల తొలగింపుకు బుధవారం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించింది. నాగారం మున్సిపాలిటీ పరిధిలో, రాంపల్లి గ్రామంలో యమపాశాలుగా మారిన ఈ వైర్లు ప్రమాదకరమని గుర్తించిన అధికారులు నిన్నటి నుండి కేబుళ్ల తొలగింపు పనులు చేపట్టారు. వేలాడిగా ఉన్న టీవీ, ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించడంతో సంబంధిత సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఈ సందర్భంగా ఎస్ఈ ప్రతిమ షోమ్ మాట్లాడుతూ, "ప్రజల ప్రాణ భద్రతే మాకు ప్రాధాన్యం. కరెంట్ స్తంభాలపై కేబుళ్లు అనధికారంగా అమర్చడం చట్ట విరుద్ధం. రామంతాపూర్ ఘటన పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం. ఈ డ్రైవ్ నిరంతరాయంగా కొనసాగుతుంది. అవసరమైతే మున్సిపల్, పోలీసు శాఖలతో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకొని, ఎలాంటి సమస్యలు గమనించినా వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ లింగయ్య గౌడ్, ఏడీఈ నందకిశోర్, ఏఏఈ మురళి కృష్ణ, సిబ్బంది జంగయ్య, నర్సింహ, అంజి, యాదగిరి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



కేబుల్ వైర్లను విద్యుత్ స్తంభాల నుండి తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న ఎస్ఈ తదితరులు

# యువతకు ఆదర్శప్రాయుడు రాజీవ్ గాంధీ

## ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్




**శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** నేటి తరానికి ఆదర్శప్రాయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మేడ్చల్ మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్ అన్నారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా మూడు చింతలపల్లి పురపాలక సంఘం కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ......దేశంలో అనేక సంఘ సంస్కరణలను తీసుకువచ్చి దేశాన్ని అగ్రగామిగా నిలిపిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగా లక్ష్మారెడ్డి, దోసకాయల వెంకటేష్, వేణుగోపాలరావు, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఇర్రి రవీందర్ రెడ్డి, దేవాలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, జగ్గిపోతుల నర్సింలు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ సేవాదల్ అధ్యక్షులు జాఫర్, పోతారం గ్రామ శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, ప్రవీణ్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# గణపతి నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

● ఆన్ లైన్‌లో అన్ని వివరాలు సమర్పించాలి ● విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి ● డిజె లకు అస్సలు అనుమతి లేదు ● రాత్రి 10 గంటల తర్వాత మైక్ లు వాడొద్దు ● మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ● బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ నుమన్ అలీ




బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ నుమన్ అలీ

**బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** బషీరాబాద్‌వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణపతి విగ్రహాలను, మండపాలను ఏర్పాటుచేసే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ నుమన్ అలి వెల్లడించారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని పోలిస్టేషన్లో ఎస్ఐ. నుమన్ అలీ విలేకరులతో మాట్లాడుతూ...

వినాయక మండపాల వద్ద వాహనాలు పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఆటంకం కలిగించరాదని పేర్కొన్నారు. భక్తుల గైడ్ కోసం వాలంటీర్స్ ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యంగా ట్రాఫిక్ – క్యూలైన్స్ మేనేజ్ మెంట్ కోసం మండపాల దగ్గర తగిన శుభ్రత పాటించాలని పేర్కొన్నారు.

పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి. మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా) మరియు కమిటీ ప్రెసిడెంట్/ కన్వీనర్/సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి.అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం, గ్రామపంచాయతీ పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే వినియోగించాలి. పోలీస్ స్టేషన్లో ఇచ్చిన అనుమతి కాపీని మండపంలో కనపడేలా ప్రదర్శించాలి. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి...

## మేడ్చల్ జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** భారతదేశ మాజీ ప్రధాని కీర్తిశేషులు రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని దేశం కోసం బలిదానమైన అమరుడని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారంమాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవర యంజాల్ లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీ సీతారామస్వామి దేవస్థానం ధర్మకర్తలు భారతి, గుడిసెని హరికృష్ణ, రాజు బోయిన శ్రీనివాస్ యాదవ్, గట్టు ప్రదీప్ కుమార్, తి గుళ్ళ మురళి గౌడ్, చింతల నరసింహారెడ్డి, తిగుళ్ల దర్శన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సూరమాంబ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం...

● పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి పురపాలక సంఘ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సూరమాంబ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టి పి సి సి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి, సూర మాంబ దేవి దీవెనలు ప్రజలపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్, ఆర్టీఏ నెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, వంగా లక్ష్మారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మూడు చింతలపల్లి గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# సీపీఐ మహాసభల్లో ప్రతినిధిగా అవకాశం సంతోషదాయకం

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** సీపీఐ రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా అవకాశం కల్పించడం సంతోషదాయకమని సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో జరుగుతున్న మహాసభలకు ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మహాసభల్లో గత కార్యక్రమాలపై సమీక్షా, భవిష్యత్ కార్యాచరణతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మహాసభల్లో సీపీఐ రాష్ట్ర నాయకులతో పాటు కేంద్ర కమిటీ నాయకులు రాజా, నారాయణ, అజీజ్‌పాష, చాడా వెంకట్‌రెడ్డి, పశ్య పద్మ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంభశివరావు తదితరులు హాజరైనట్లు తెలిపారు.

# ఆసుపత్రి పరిశుభ్రత, మౌలిక వసతుల మెరుగుదలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

- శామీర్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ
- డెంగూ కేసులపై ఆరా





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** శామీర్‌పేట్ మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మన చౌదరి బుధవారం తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యంగా ప్రహరీ గోడ నిర్మాణం, గేటు ఏర్పాటు వంటి అంశాలపై వెంటనే నివేదికలు పంపాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు.ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ కలెక్టర్ విచారణ జరిపారు. పైకప్పు నుండి నీటి లీకేజీ, బెడ్స్ కొరత, వాష్‌రూమ్స్ నిర్వహణలో లోపాలు, డ్రైనేజీ సమస్యలపై మెడికల్ ఆఫీసర్ శివకిరణ్ వివరణ ఇచ్చారు. దీనికి స్పందించిన కలెక్టర్, నీరు లీకేజీ సమస్యను పరిష్కరించేందుకు రేకులతో షెడ్ ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ, బెడ్స్, వాష్‌రూమ్స్ కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఫీవర్ సర్వే వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఈ నెలలో రెండు డెంగూ కేసులు నమోదయ్యాయని, వారికి తగిన చికిత్స అందుతోందని మెడికల్ ఆఫీసర్ తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ ల్యాబ్, లేబర్ రూం, స్టోర్ వంటి విభాగాలను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ తహసీల్దారు యాదగిరి రెడ్డి, డిసిహెచ్‌ఎస్ సునీత, మెడికల్ ఆఫీసర్ శివకిరణ్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20):** వికారాబాద్ జిల్లాలో పనుల జాతర–2025 లో బాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత అంకితభావంతో ప్రజలను బాగస్వామ్యం చేయడాని కి రేపు గ్రామీణ ప్రాంతాలలో పలు అభివృద్ధి పను లు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతి రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్), మరియు ఆర్‌డబ్లుస్ శాఖల సమన్వ యంతో పనుల జాతర –2025కు ఏర్పాట్లు చేయ డం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్ట బోయే నూతన గ్రామపంచాయతి భవనాల నిర్మాణా లకు, అంగన్వాడి భవనాల నిర్మాణాలకు, స్వచ్ఛభార త్ మిషన్ (గ్రామీణ్) ద్వారా నిర్మించే ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్, సగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం సిఆర్‌ఆర్ నిధులతో కొత్తగా చేపట్టి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికే పూర్తి అయిన గ్రామ పంచాయతి భవనాలు, అంగన్వాడి భవనాలను, గ్రామీణ రహదారుల, సిసి రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనుల ప్రారం భోత్సవానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ



ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# ఆలయంలో ముందుగానే రెక్కి నిర్వహించి దొంగతనం

- సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆలయంలో చోరీ
- హుండీలలో నగదు,కానుకల దొంగతనం
- పోలీసులకు సవాల్‌గా మారిన వరుస దొంగతనాలు



ఆలయం హుండీ పరిశీలిస్తున్న ఎస్ఐ

**యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 20):**

మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి.దొంగలకు గుడి,బడి అనే తేడా లేదు ఎక్కడ పడితే అక్కడ దొంగతనా లకు పాల్పడుతున్నారు సంగెంకుర్దు సమీపంలో సంగమేశ్వర ఆలయంతో పాటు శనీశ్వరస్వామి దేవాలయంలో నాలుగు సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు అమావాస్య పౌర్ణమి రోజు అయితే భక్తులతో కిటకిటలాడుతుంది. కోరిన కోరికలు తీర్చే త్రివేణి సంగమేశ్వర స్వామి హుండీల మీద కన్నేసిన





హుండీలలో నగదు,కానుకల దొంగతనం

దొంగలు స్వామివారి రెండు హుండీలను పగలగొట్టి అందులో ఉన్న కానుకలను దోచుకెళ్లారు.సంగమేశ్వర ఆలయం హుండీలో సుమారు రూ.70వేలు,శనీశ్వర దేవాలయంలో సుమారు రూ. 40వేలు ఉన్నట్లు ఆలయ పూజారి జంగం జగదీశ్వర్ తెలిపారు.బుధవారం ఉదయం వచ్చి చూసే సరికి దేవాలయంలో హుండీలు ధ్వంస మైనట్లు గుర్తించారు.వెంటనే దేవాలయ చైర్మన్ సంజీవరెడ్డి యాలాల పోలీసులకు సమాచారం అందించారు,విషయం తెలుసుకున్న ఎస్ఐ విఠల్ దేవాలయం సందర్శించి చోరీ ఏ విధంగా జరిగిందనే విధానాలను పరిశీలించారు.ఈ మేరకు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.




సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆలయంలో చోరీ

## దేశానికి టెక్నాలజీ అందించిన నాయకుడు రాజీవ్‌గాంధీ : మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరులో రాజీవ్ గాంధీ జయంతిలో జంగారెడ్డి, నాయకులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20):** దేశంలో సాంకేతిక విప్లవం తీసుకవచ్చి ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ 81 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంక టేష్ గౌడ్ ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... దేశాన్ని సాంకేతిక రంగంలో పురోగాభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అతి పిన్న వయసులో ప్రధానమంత్రి పదవిని చేపట్టి దేశ భవిషత్‌కు బాటలు వేశారని అన్నారు. గాంధీ వారసత్వాన్ని అందిపుచ్చుకుని దేశాన్ని ప్రగతి బాటన నడిపారని కొనియాడారు. 18 ఏళ్లకే ఓటు కల్పించారని గుర్తు చేశారు. ఐటి రంగంలో భారత దేశం ప్రపంచ దేశాలతో పోటి పడాల న్నారు.. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్,మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, మోటే రమేష్, బుక్క పాండురంగారెడ్డి, ఎడ్ల కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి,గాదే కుమార్, నాయకులు బి.శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, నిరంజన్, నవీన్‌కుమార్, చందం శ్రీకాంత్, సంతోష్, వెంకటరమణ, మహేందర్, రాజశేఖర్‌రెడ్డి, వరికుప్పల శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఇర్విన్‌లో వైభవంగా పోచమ్మ బోనాలు



బోనాలతో ఊరేగింపుగా తరలుతున్న మహిళలు, భక్తులతో మాజీ సర్పంచ్

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 20):** మాడ్గుల మండలం ఇర్విన్‌లో బుధవారం పోచమ్మ బోనాల ఉత్సవాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు స్వగ్రామానికి చేరుకోవడంతో ఇర్విన్‌లో సందడి వాతావరణం నెలకొంది.అమ్మవారి ఆలయాన్ని ఉత్సవ నిర్వాహకులు పచ్చటి తోరణాలతో శోభాయమానంగా ముస్తాబుచేశారు.ఈసందర్భంగా పోచమ్మ దేవాలయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాన్ని తీసుకొని ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్ళారు. ఈసందర్భంగా బోనాల ఊరేగింపులో మహిళల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



సంగెంలో పంచాయితీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20):** కేశంపేట మండలం సంగెంలో బుధవారం ఆకస్మికంగా మృతి చెందిన పంచాయితీ కార్మికుడు జోగన్నగూడెం రమేష్ కుటుంబానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి రూ. 5 వేలు, మాజీ జడ్పిటిసి తాండ్ర రూ.5 వేలు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ప్రభుత్వం తరపున ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం, కుమ్మరి నవీన్, సురేష్, అర్జున్, చంద్రమౌళిగౌడ్, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా విద్యా ప్రమాణాలు కొనసాగాలి - జితేంద్ర చక్రవర్తి పుట్టా

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** విద్య ప్రతి అభివృద్ధి లక్ష్యాలను ప్రభావితం చేస్తుందని, నాణ్యమైన విద్య అందినప్పుడు పేదరిక నిర్మూలన, సమానతం, మెరుగైన ఉపాధి అవకాశాలు పొందడానికి దోహద పడుతుందని, యూనివర్సిటీలు అదిశగా కృషి చేయాలని మాస్టెక్ డిజిటలీ చీఫ్ డెలివరీ ఆఫీసర్ జితేంద్ర చక్రవర్తి పుట్టా అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీనిధి యూనివర్సిటీ ఓరియంటేషన్ డే కార్యక్రమం బుధవారం జరిగింది.

ఈ కార్య క్రమంలో జితేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యూనివర్సిటీ ఐక్యరాజ్య సమితి రూపొందించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా ముందుకు వెళ్ళాలని, 2030 సుస్థిర అభివృద్ధి కోసం అజెండాను స్వీకరించడం ద్వారా మానవాళికి ఒక మార్గాన్ని దార్శనికతను రూపొందించిందని, ఈ లక్ష్యాలు పేదరికాన్ని ఎదుర్కోవడానికి, అసమానతను పరిష్కరించడానికి, ఆరోగ్య శ్రేయస్సును మెరుగైన పౌర జీవనాన్ని ప్రోత్సహించడానికి వాతావరణ సంక్షోభాన్ని తగ్గించడానికి ఒక ప్రణాళిక అందిస్తుందని తెలిపారు. సుస్థిర అభివృద్ధిలో నాలుగు ప్రధాన మైనవి అందరికీ సమగ్రమైన సమానమైన నాణ్యమైన విద్యను నిర్ధారించడం అలాగే జీవితాంతం నేర్చుకోవడానికి ప్రోత్సహించడం అన్ని లక్ష్యాలలో ఇది ప్రత్యేక మైన స్థానాన్ని కలిగి ఉందని అన్నారు.




అంతకు ముందు యూనివర్సిటీ ప్రెసిడెంట్ కె. అభిజిత్ రావు మాట్లాడుతూ ప్రపంచ విద్య సంక్షోభంలో ఉందని, 2023 సంవత్సరం వరకు 272 మిలియన్లకు పైగా పిల్లలు, ప్రత్యేకంగా యువత కళాశాలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. పిల్లలలో పఠన నైపుణ్యం కేవలం 58 శాతం ఉందని, గణిత నైపుణ్యం 44 శాతం ఉందని, అభ్యాస అసమానతలు తీవ్రంగా ఉన్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి యూనివర్సిటీ ఛాన్స్ లర్ డాక్టర్ కె.టి.మహి, వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ నర్సింహా రెడ్డి, రిజిస్ట్రార్ చంద్రశేఖర్, డీన్ కార్తీకేయన్, వివిధ విభాగా ధిపతులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు...నాగారం-దమ్మాయిగూడలో గణేశ్ నిమజ్జన సమన్వయ సమావేశం

- **అన్ని కమిటీలు తప్పనిసరిగా హాజరు కావాలి**
- **మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి**

**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆగస్టు 18న, అలాగే కీసర ఆర్డీవో ఆధ్వర్యంలో ఆగస్టు 19న గణేశ్ నిమజ్జనం-2025 ఏర్పాట్లపై సమీక్షా సమావేశాలు జరిగాయి. ఈ రెండు సమావేశాలలో జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు ఇచ్చిన సూచనల మేరకు దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో కూడా ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి తెలిపారు.

నేడు (ఆగస్టు 21వ తేదీ గురువారం) ఉదయం 11 గంటలకు నాగారం స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమన్వయం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో నాగారం, దమ్మాయి గూడ పరిధిలోని గణేశ్ ఉత్సవ



కమిటీలు, కాలనీ సంఘ బాధ్యులు, స్థానిక నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని కమిషనర్ సూచించారు. నిమజ్జనానికి ముందు ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పర్యావరణహిత చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశ అజెండాలో ప్రధానాంశాలుగా నిమజ్జన సమయంలో శాంతి భద్రతా చర్యలు, ఊరేగింపుల మార్గాలు, సమయాల కేటాయింపు, బహిరంగ దహనం నిషేధం, ప్లాస్టిక్ తదితర హానికర వస్తువుల వాడకం తగ్గింపు వంటి అంశాలు ఉన్నాయి. అలాగే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, హానికర రంగులు వాడకూడదనే సూచనలతో పాటు మట్టి వినాయక విగ్రహాల వినియోగం, శుభ్రత, సురక్షిత చర్యలు, వాలంటీర్ల సహకారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "నాగారం మరియు దమ్మాయిగూడ పరిధిలో గణేశ్ నిమజ్జనాన్ని పూర్తిగా పర్యావరణహితంగా, శాంతి యుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరం. అందువల్ల కమిటీలు, కాలనీ సంఘాలు, స్థానిక నాయకులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై తమ వంతు సహకారం అందించాలి" అని ఆయన పేర్కొన్నారు.

# పెద్దెముల్‌లో రాజీవ్ గాంధీ జయంతి



జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్‌నాయకులు

**పెద్దెముల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** పెద్దేముల్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టి.పి.సి.సి. మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్ మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ యవత ఓటు హక్కును 25 సంవత్సరాలనుండి 18 సంవత్సరాలకు కుదింపు చేశారని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కె గోపాల్ మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ సేవలు మర్వలేనివి దేశ ప్రజల కోసం ఉగ్రవాదుల చేతిలో అమరులైన కుటుంభం గాంధీ కుటుంభం అని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ పెద్దేముల్ మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ యం.డి. నసీర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వీ ప్రవీణ కుమార్, మండల బీసీ సెల్ అద్యక్షుడు బుదరం వెంకయ్య, కార్యదర్శి వడ్ల అనంద చారి జైపాల్ రెడ్డి, కోళ్ళ పెంట్టప్ప, కోళ్ళ గోపాల్, గాజుల ఇబ్రహీం కుమ్మరి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## తాసిల్దార్ భరత్ కుమార్ గౌడ్



విద్యార్థులతో కలిసి బోజనం చేస్తున్న ఎమ్మార్వో భరత్ కుమార్ గౌడ్

**పూడూర్ మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించాలని తాసిల్దార్ భరత్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని ఎనికేపల్లి గ్రామ సమీపంలో గల తెలంగాణ మోడల్, ఆదర్శ పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తెలిపారు.మౌలిక వసతుల కల్పన నాణ్యమైన విద్య పరిసరాల పరిశుభ్రత పైన విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అవసరమైతే విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని అందించాలన్నారు. అత్యవసర వైద్య చికిత్స కొరకు మాత్రలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## - బాలగౌని వెంకటేష్ గౌడ్



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న బాలగౌని వెంకటేష్ గౌడ్.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20) :** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగౌని వెంకటేష్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో చౌకధరల దుకాణం వద్ద లబ్దిదారులకు బుధవారం నూతన రేషన్ కార్డులను పింపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో పేదలకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. అర్హులైన పేదలకు సొంతింటి కల సాకారం చేస్తున్న గణత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంతం శంకర్ రెడ్డి, సుధాకర్, బాలగౌని ప్రవీణ్ గౌడ్, కాలనీ మాజీ అధ్యక్షుడు బలరాం, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేవేందర్, నాయకులు పల్లపు రమేష్, గంధ మల్ల రమేష్ గౌడ్, జాఫర్ హుస్సెన్, మధుకర్ రెడ్డి, వినయ్, వంగాల లక్ష్మి గౌడ్, పావని తహశిల్దార్ కార్యలయం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాన్ రెడ్డి, డీలర్ అనిల్ కవిత, లబ్ధిదారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

- **దరఖాస్తుల ఆహ్వానం**
- **మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయ కుమారి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** సెప్టెంబర్ 5న జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా అర్హులైన ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను ఆగస్టు 26లోగా కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించుకోవాలని అధికారులు సూచించారు. ఈ గడువు తర్వాత అందిన దరఖాస్తులు ఏ పరిస్థితుల్లోనూ పరిగణించబడవని, అలాగే డ్రాయింగ్ ఆఫీసర్ (డీడీవో) ధృవీకరణ లేని దరఖాస్తులు పరిశీలనకు అర్హం కాబోవని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయ కుమారి స్పష్టం చేశారు. అర్హులైన ఉపాధ్యాయులు సమయానికి దరఖాస్తులు సమర్పించి తమ సేవలకు గుర్తింపు పొందాలని ఆమె సూచించారు.

# ఘనపూర్ క్షేత్రగిరి ఆలయ హుండీ లెక్కింపు 22న..



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామంలోని శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు దేవాదాయ ఈవో వెంకన్న ఒక ప్రకటనలో ప్రకటించారు.ఈ సందర్భంగా క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతినిధులు, మేడ్చల్ తాసిల్దార్ కార్యాలయ అధికారులు, ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు జరగనుంది.

# మార్వాడీల జోలికొస్తే ఖబర్దార్

▶▶ మార్వాడీలు కూడ భారతదేశ పౌరులే ▶▶ ఈ దేశంలో ఎక్కడైనా నివసించే హక్కుప్రతి భారతీయుడికి ఉంది : బీజేపీ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20):సికింద్రాబాద్‌లో ఇద్దరు మనుషుల మధ్యన జరిగిన గొడవని రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించి మార్వాడీ గో బ్యాక్ అంటూ హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చే ప్రయత్నం జరుగుతున్నదని బీజేపీ నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలు తెలంగాణకే కాదు దేశానికి కూడ మంచిది కాదని ఇలాంటి విచ్ఛిన్నకర శక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ మేరకు బుధవారం అరవింద్‌చారి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మార్వాడీలు తెలంగాణ సమాజంలో భాగంగా కలిసి పోయారని, రాజ్యాంగం ప్రకారం ఈ దేశ పౌరులు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ఉందన్నారు. ప్రతి భారతీయుడికి తనకు నచ్చిన వ్యాపారం చేసుకునే హక్కు భారతరాజ్యాంగం కల్పించిందని, ఈ మధ్యకాలంలో కొందరు కావాలనే మార్వాడి గో బ్యాక్ అనే నినాదంతో తెలంగాణ సమాజానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా కుట్రలు చేస్తున్నట్లు ఆయన విమర్శించారు. కొంత మంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్యలో గొడవలు పెట్టి హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నట్లు అరవింద్‌చారి విమర్శించారు. కోమటోళ్లు సామాజిక స్మగ్లర్లు అని మాట్లాడి పుస్తకాలు రాసిన వాళ్లే ఈరోజు మార్వాడీలను నిందిస్తూ వాళ్లని చెడుగా చూపే ప్రయత్నం చేస్తున్నారని, అసలు ఇద్దరు వ్యక్తుల మధ్యలో జరిగిన గొడవని అంతటితో వదిలేయకుండ సమాజంలో అల్లర్లు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర, గుజరాత్ అలాగే రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అక్కడ వ్యాపారాలు, కూలి పనులు చేసుకోవటం లేదా అని అరవింద్‌చారి ప్రశ్నించారు.దేశంలోని ఇతర రాష్ట్రాల్లో తెలంగాణకు చెందినవారు వ్యాపారాలు చేసుకోగా లేనిది మార్వాడిలు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే తప్పేంటని, అదే హిందూ సమాజం కులవృత్తులుగా భావించే మంగలి, ఆరెకటిక, చెప్పుల వ్యాపారం వంటి వృత్తులకు అదే బంగ్లాదేశ్ నుంచి మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యాలు భారత్‌లోకి వచ్చి వ్యాపారాలు చేసుకోవడం లేదా అని పేర్కొన్నారు. రోహింగ్యాలను ఎదిరించే దమ్ము లేక మార్వాడీలు గో బ్యాక్ అంటూ హిందూ సమాజంలో చిచ్చుపెట్టజూస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో అల్లర్లు సృష్టించాలని చూస్తున్న వాళ్లను బిజెపి వదిలబొదని ఈ సందర్భంగా అరవింద్‌చారి హెచ్చరించారు.

## యువతకు రాజీవ్ గాంధీ స్ఫూర్తిదాయకం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 20) : దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలకు నాంది పలికి, ప్రపంచ దేశాలలో భారత్ కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని పార్టీ నాయకులు అన్నారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వారు కోరారు.భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలిలోని శ్రీశైలం, హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశానికి ప్రపంచ దేశాలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియాడారు. దేశం కొరకు జీవితాన్ని ధారపోసిన గొప్ప నేత దివంగత రాజీవ్ గాంధీ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెంచు సంఘం రాష్ట్ర నాయకుడు మంగ్లీ రాములు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, వస్పుల శ్రీశైలం, మైనారిటీ నాయకులు ఖాదర్, అలీం, ఖలీల్, కాలె మల్లయ్య, మల్లేష్, సుదర్శన్, శ్రీశైలం, శేఖర్ గౌడ్, ప్రసాద్, సురేష్, కృష్ణ, సాయిలు, హరిలాల్, శ్రీపాల్, దేవరశెట్టి మహేష్, రఫీ, ఫరీద్ పాల్గొన్నారు.

## శ్రీ ఈదమ్మ పోచమ్మ దేవాలయ శంకుస్థాపన పూజలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 20)అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మైలార్దేవపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారంరాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ, దేవాలయంలో శంకు పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దేవాలయా నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన శంకు పూజ వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెసెల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి,దయానంద్,రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిది జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ డేవిడ్ దయానంద్,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావురాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్



వర్రీ,రగడంపల్లి శ్రవణ్,పెంద్యాల శ్రీధర్,రజినీకాంత్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక నిధులతో వీధిలైట్ల ఏర్పాటు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 20): రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక నిధులతో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. మండలంలోని ఆకులమైలారం గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొవవతో 5 లక్షల విలువ గల 75 వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్, మాజీ ఉపసర్పంచ్ గొరిగె రాజు,రామ్‌రెడ్డి, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రావుల జంగయ్య, గుర్రం బాబు, రావుల శ్రీకాంత్, అల్లం శ్రీకాంత్, రావుల సత్యం,గొరిగె పవన్, గుండు సురేష్, అమరేందర్‌రెడ్డి, అచ్చున శ్రీనివాస్, రావుల మహేష్, గుర్రం శివ, ఆదిమూలం రామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసంపూర్తి కళాశాల భవన నిర్మాణాన్ని చేపట్టాలని రాస్తారోకో




ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 20) : ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆమనగల్లు కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తోరోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు మారుతున్న ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు మాత్రం పూర్తి కావటం లేదన్నారు. 24 ఏండ్లు గడుస్తున్న స్వంత భవనం కలగానే మిగిలిపోయిందిని స్వరాష్ట్రంలో కూడా చెట్ల కింద ఆరుబయట చదువులు కొనసాగే దుస్థితి నెలకొందని వారన్నారు. కనీసం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత ప్రభుత్వం జూనియర్ కళాశాల అసంపూర్తి భావన నిర్మాణానికి కృషి చేయకుండా కాలయాపన చేసిందని. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా ఈ ప్రభుత్వం అయిన కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థుల తో కలిసి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, అమనగల్లు కార్యదర్శి కుర్మిద్ద శివ, వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగాపూర్‌లో విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20): నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో మంగళవారం సాయంత్ర విద్యుత్ షాక్‌కు గురై మురళి(34) అనే రైతు మృతి చెందారు. మురళి తన వ్యవసాయ పొలంలోని డైరీఫాంలో కుట్టు మిషన్ పని చేయడం లేదని, విద్యుత్ సరఫరా కావడం లేదని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై పడిపోవడంతో గమనించిన కుటుంబీకులు అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించిన మురళి చికిత్స పొందుతూ చనిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు నందిగామ పోలీసులు తెలిపారు.

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్‌కు పితృవియోగం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20) : చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మద్దెల చింటుకు పితృవియోగం జరిగింది. ఆయన తండ్రి మద్దెల రామ చంద్రయ్య(60) బ్రెయిన్ డెడ్‌తో మంగళవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య, పలువురు ప్రజాప్రతి నిధులు, వివిధ పార్టీల నాయకులు భూతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రామచంద్రయ్య అకాల మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, అత్తెల్లి అనంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ డైరెక్టర్లు గౌండ్ల యాదయ్య, అబ్దుల్‌గని, నాయకులు మంగలి యాదగిరి తదితరులు ఉన్నారు.

# ఎడతెరిపి లేని వర్షాలతో నీటమునిగిన పంటలు

★వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులందరిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది : నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20): గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో నంది గామ మండలంలోని వివిధ గ్రామాల రైతుల పంటలు నీటమునిగి, దెబ్బతిని వారి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ఈ సందర్భంగా మండల కేంద్రం సమీపంలోని చెన్నయ్య చెరువు అలుగు పారడంతో చెరువుకింది పొలాల్లో వర్షపునీరు చేరి ప్రధానంగా వరిపంటలు నీటమునిగి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి సాగుచేసిన వరి పైరు వర్షపు నీటిలో మునగడంతో రైతులు చెన్నగల్ల నర్సింహులు, శివగళ్ళ యాదయ్య, షేక్ నాయక్ తదితరులు ప్రభుత్వం ద్వారా తమను ఆదుకునేలా చూడాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.

**పంటలు నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది**

**కావలి కృష్ణ, మాజీ సర్పంచ్, నర్సప్పగూడ**

వర్షాలకు పంటలు నష్టపోయిన ప్రతి రైతును కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఆదుకుంటుంది.రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు వర్షాలకు దెబ్బతిన్న, నష్టపోయిన పంటలకు ఎకరాకు 10వేల రూపాయల పరిహారం అందించడం జరుగుతుందని రాష్ట్ర మంత్రి జూపల్లి ప్రకటించింది.



# సొంత డబ్బుతో భూములు కొనుగోలు చేసి ప్రభుత్వానికి అందించిన రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావ్**

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్:**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బిసి హాస్టల్‌ను కబ్జా చేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రావు అన్నారు.

రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సొంత డబ్బుతో భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి అందించిన చరిత్ర మాకుందని తెలిపారు. అంతేకానీ ప్రభుత్వ భూమిని కాజేసే దిగజారుడుతనంలో మా ప్రభుత్వం లేదు అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు దౌల్తాబాద్ కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ ను విద్యార్థుల సమస్యలను ఏ రోజు పట్టించుకోలేదు అన్నారు. కనీసవసతులు కూడా మెరుగుపరచాలని ఆలోచన కూడా చేయలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హాస్టల్లో ఉండే బీసీ విద్యార్థుల సంరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రహరీ గోడ నిర్మాణానికి 7లక్షల యాభైయ్ వెయ్యిలు రూపాయలు మంజూరు చేసింది అన్నారు. అభివృద్ధి పనులు కూడ తుది దశకు చేరుకుందని అన్నారు. హాస్టల్ మరింత అభివృద్ధి కోసం మరో 7 లక్షల రూపాయలు మంజురు చేస్తున్నారని సమాచారం తెలుసుకొని ఓర్చుకోలేని తనంతో ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలకు పూనుకుంటున్నారు.

ప్రతిపక్షాలు అభివృద్ధి విషయం పట్ల సూచనలు చేయాలని ఇట్లాంటి నిరాధరణ ఆరోపణ చేయడం



సమంజసం కాదన్నారు.

# తాండూరు సెగ్మెంట్‌లో రేపు అభివృద్ధి పనుల జాతర షురూ..



**తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 20):**
తాండూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర షురూ కానుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల జాతర 2025కార్యక్రమంలో భాగంగా తాండూరు నియోజకవర్గంకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి ఈ మూడు కోట్ల రూపాయలతో తొమ్మిది గ్రామ పంచాయతీ భవనాలు, పదకొండు అంగన్వాడీ భవనాలు నిర్మించానున్నారు. ఈ భవనాలను రేపు శుక్రవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. ముందుగా పెద్దేముల్ మండలం లోని సిద్దన్న మడుగు తండా, యాలాలలోని జూంట్టి పల్లీ, పగిడి పల్లీ, గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపనలు, పెద్దేముల్‌లోని ఇందూర్, బండ పల్లీ, యాలాలలోని

- **11అంగన్వాడీ, 9 జీపీ భవనాలకు మూడు కోట్లు మంజూరు**
- **ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేత రేపు శంకుస్థాపనలు**
- **హర్షం వ్యక్తం చేస్తున్న జనం**

ముకుందపూర్ గ్రామాలలో అంగన్వాడీ భవనాలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలల్లో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై జరిగే మోసలాపై ప్రజలు జాగ్రత్త వహించాలి

**దోమ ఎస్‌బిఐ మేనేజర్ మాధవరావు**

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 20):**
డిజిటల్ సైబర్ మోసలా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమ మండల ఎస్‌బిఐ శాఖ మేనేజర్ మాధవరావు అన్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామంలో నిర్వహించిన జన సురక్ష పరిపూర్ణ ప్రచార శిభిరంలో పాల్గొని ప్రజలకు డిజిటల్ లావాదేవీలా పైన జరుగుతున్నా మోసలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అయన మాటాడుతు ఏస్‌బిఐ ఖాతా కలిగిన 18 నుండి 70 సంవత్సరాలలోపు కలిగిన ప్రతి ఒక్కరు ప్రమాద బీమా ఇన్సరెన్స్‌లు చేయించుకోవాలని అన్నారు. పీఎంఎస్ బివై, పీఎం జేజేబివై, ఇన్సూరెన్స్ చేసుకోవడం వల్ల భవిష్యత్‌లో జరిగే ప్రమాదల పైన ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాధవ రావు, ఫీల్డ్ ఆఫీసర్ సాయిరాం, రవి బ్యాంకు సిబ్బంది, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు బోయిని కృష్ణవేణి, వివో ఏలు, వివికే లుతదితరులు పాల్గొన్నారు.




డిజిటల్ లావాదేవీల పై జరిగే మోసలా పై ప్రజలు జాగ్రత్త వహించాలి

## జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మహ్మద్ ఇబ్రహీం (మఖ్బూల్ భాయ్)

**వెంగళరావునగర్, మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీగా వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఇబ్రహీం (మఖ్బూల్ భాయ్) నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని మంగళవారం గాంధీ భవన్‌లో మహ్మద్ ఇబ్రహీంకు అందజేశారు. ఇబ్రహీం (మఖ్బూల్ భాయ్) మాట్లాడుతూ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించినందుకు మల్లిఖార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు చాలా ఆనందంగా ఉందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మఖ్బూల్ భాయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మనోజ్ యాదవ్, పార్టీ నాయకులు ప్రవీణ్ యాదవ్, పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ డబ్బాలను చక్కగా దాచారు..

**హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :**

నగరం స్వచ్ఛత కోసం జిహెచ్ ఎంసి అంద జేసిన డబ్బాలను నిరు పయోగంగా నారాయ ణగూడ బస్ స్టాప్ వెనక చక్కగా దాచి పెట్టారు. అవంతి కాలేజ్ బిల్డింగ్ కింద ఉన్న హెూండా షోరూం కి ఎదురుగా ఫుట్పాత్ పై ఏర్పాటు చేసిన స్వచ్ఛ డబ్బాలను, తొలగించి దాచిపెట్టిన తీరు పలువురికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ ఫుట్ పాత్ పై గణేష్ విగ్రహాల ఏర్పాటు కోసం డబ్బాలను తొలగిం చినట్లుగా పలువురు తెలిపారు. వీటి తొలగింపులో హెూండా షోరూం పాత్ర ఉండవచ్చుననే అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఉండే ఎస్ ఎఫ్ ఏ .. ఈ విషయాన్ని ఇంతవరకు గుర్తించక పోవడం దురదృష్టకరం. స్వచ్ఛత కోసం ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఏలు తమ బాధ్యతలను మరచి, నిమ్మకు నీరెత్తినట్లుగా విధులను నిర్వహిస్తున్నట్లు ఈ ఘటనతో నిరూపితం అవుతుంది. వెంటనే జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగానికి చెందిన అధికారులు స్పందించి స్వచ్ఛ డబ్బాలను యధా స్థానంలో అమర్చాలని సూచించారు. వీటిని అక్రమంగా తొలగించిన వారిపై కూడా కట్టిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు మల్లేష్ డిమాండ్ చేశారు.

## రాయడం స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ
## గీతం మూడు రోజుల అకడమిక్ రైటింగ్ వర్క్ షాప్ ప్రారంభోత్సవంలో వక్తలు

**హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :**

రాయడం అనేది స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ అని, బలమైన రచనా నైపుణ్యాలు మానవీయ శాస్త్రాలలోనే కాకుండా నిర్వహణ (మేనేజ్మెంట్)లో కూడా చాలా ముఖ్యమైనవని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'ఆలోచనల నుంచి ప్రభావం వరకు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యశాలను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పరిశోధన, వృత్తిపరమైన కమ్యూనికేషన్లో రాణించడానికి కీలకమైన, నిర్మాణాత్మక, ప్రభావవంతమైన రచనలో విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని రూపొందించారు. గ్లాస్గో విశ్వవిద్యాలయానికి చెందిన సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మితాజా చక్రవర్తిబీ అజీమ్ ప్రేమ్ జీ వర్సిటీకి చెందిన మానవ శాస్త్రవేత్త డాక్టర్ శ్వేతా రాణిబీ గీతం బెంగళూరుకు చెందిన భాషావేత్త డాక్టర్ నూపూర్ ఆషర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ముఖాముఖి ద్వారా ఇందులో పాల్గొనేవారు విమర్శనాత్మక పఠనం, ధ్వని వాదనలను వినిపించడం, పొందికగా రాయడంలో నైపుణ్యం సాధిస్తున్నారు. అంతేగాక, నోట్సు రాసుకునే పద్ధతులను మెరుగుపరచడం, రచన యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవడంపై కూడా దృష్టి పెడుతున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యశాల ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, మనం ఎందుకు, ఎలా వ్రాస్తాము, అందులో ఎదుర్కొంటున్న సవాళ్లు, రచనను రూపొందించే సమస్యలపై విద్యార్థులు ఆలోచించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎస్ హెచ్ఎస్ ఇన్-ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ టి.శామ్యూల్, మనం ఎలా చదువుతాము, ఎలా ఆలోచిస్తాము అనేదాని గురించి ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా మాట్లాడుతూ, నేటి విద్యార్థులు తమ రచనలను మెరుగుపరుచుకోవడానికి చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు (ఏఐ) సాధనాలపై ఆధారపడుతున్నారని, కానీ నిజమైన పరీక్ష వారు నిజంగా ఎంత అర్థం చేసుకుంటారు, స్వయంగా వ్యక్తీకరించే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆ వ్యక్తిగత నైపుణ్యాలకు పదును పెట్టడానికే ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా విద్యా రచన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యా రచన నిర్మాణం, స్పష్టతతో రాయడం సులభం కాదని, అయినప్పటికీ ఇది విద్యార్థులు, అధ్యాపకులు ఇద్దరికీ ఎంతో అవసరమని, ఇటువంటి చొరవలు విద్యా దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడతాన్నారు.